# సింగరేణి క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేయాలి

**మందమర్రి-రామకృష్ణాపూర్-నవభూమి:** సింగరేణి క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేయాలని సోమవారం ఎస్ఓటు జీఎం విజేంద్ర ప్రసాద్ కు ఐఎన్ టియూసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడలకు సంబందించి గత రెండు సంవత్సరాలుగా క్రీడా దుస్తులు, కిట్లు,ఇవ్వడం లేదని,సామాగ్రి లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. క్రీడలకు సంబంచిన పరికరాలు అందజేస్తే మరింత నైపుణ్యతను చూపించి సింగరేణి సంస్థ కి మంచి పేరు తీసుకువస్తారని అన్నారు.యాజమాన్యం చొరవ చూపించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఇట్టి విషయం పై యాజమాన్యం త్వరలోనే పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు.వినతి అందించిన వారిలో ఐఎన్ టియూసి మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య,కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, సెంట్రల్ కమిటీ నాయకులు వై సత్యనారాయణ ,ఏరియా సెక్రటరీ బాపు,ఏరియా కమిటీ నాయకులు ఆంజనేయులు ,పిట్ సెక్రటరీలు సాంబయ్య, నక్క బాబు ఉన్నారు.



## పలిమెల పోలీసుల వనమహోత్సవం





**పలిమెల జూలై 21, నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం పలిమెల పోలీస్ స్టేషన్ ఆవరణలో కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ రాం చందర్ రావు, పలిమెల ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాటారం డిఎస్పి, సిఐ మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో మొక్కలు నాటి వనమహోత్సవం 2025 విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ రాంచందర్ రావు, పలిమెల ఎస్. ఐ రమేష్, ఆర్ఎస్ఐ వినోద్, సివిల్ పోలీస్ సిబ్బంది టీజీఎస్పి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**రామకృష్ణాపూర్-నవభూమి:** ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో ఆర్ కె 3 గని మీద కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారిని శాకాంబరి అవతారంతో అలంకరించి పూజలు జరపడం ఆనవాయితి.అదే విధంగా ఈ సంవత్సరం కూడ ప్రజలు ఎలాంటి కరువు కాటకలు,రోగాలు రాకుండ అందరిని ఆదుకోవాలని సవ్యసరామ ఋషి శిష్య బృందం, పూజారి కటకం కుమారస్వామి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు.సోమవారం అమ్మవారిని అనేక రకాల పండ్లు, కూరగాయలతో అలంకరించారు. అమ్మవారికి ప్రీతికరమైన నైవేద్యాలతో బోనాలతో అమ్మ వారికి సమర్పించారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.


## ఘనంగా పెద్దయపల్లి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండలం పెద్దయపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు పెద్దయ్యపల్లి లక్ష్మయ్య జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి తదితరులు ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పాత్ర పోషిస్తున్న లక్ష్మయ్యను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండేడు చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, లింగు నాయక్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు తిరుపతి నాయక్, జగన్ నాయక్, సుప్ప ప్రకాష్, నాగేందర్ నాయక్, గోపి నాయక్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన సీఎంవో డా. కిరణ్ రాజ్


**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సోమవారం చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ ఆకస్మికంగా



తనిఖీ చేశారు.పలు వార్డులను సందర్శించి రోగులకు సరైన చికిత్సలు అందుతున్నాయా లేదాని ఆరా తీశారు.ప్రథమ చికిత్స వార్డు, సెంట్రల్ ఫార్మసీ, వంట గదులను తనిఖీ చేసి పలు సూచనలను చేశారు. అనంతరం వైద్యులకు పలు సూచనలు చేశారు.రోగులను మర్యాదపూర్వకంగా పలకరిస్తూ చికిత్స అందించాలని తెలిపారు.వారి విషయంలో క్రమశిక్షణతో మెలగాలని సంస్థకు మంచి పేరు తీసుకురావాలంటే అది క్రమశిక్షణతో కూడిన విధి నిర్వహణతోనే సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో డివైసీఎంఓ ప్రసన్న కుమార్, సీనియర్ పిఓ ఎండి మదర్ సాహెబ్, మ్యాట్రాన్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఎఫ్సీఐ చర్లపల్లి గోదాముల నుండి డిపీఎస్ వర్కర్లను మిర్యాలగూడకు బదిలీ చేయాలి

### లిపీఎంఓలో వినతిపత్రం సమర్పించిన బిజెపి నేత రతన్



**మిర్యాలగూడ నవభూమి, జూలై 21:-** భారత ఆహార సంస్థ మిర్యాలగూడ గోదాముల నుండి చర్లపల్లి గోదాములకు హమాలీ వర్కర్లను బదిలీ చేశారని రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ రెండవసారి ఢిల్లీ సౌత్ బ్లాక్ లోని పిఎంఓ కార్యాలయంలో సమర్పించిన వినతిపత్రంలో కోరినట్టు బిజెపి నాయకులు బి. రతన్ సింగ్ తెలిపారు. మిర్యాలగూడ నుండి చర్లపల్లికి బదిలీ చేసిన డిపిఎస్ వర్కర్లను వెంటనే మిర్యాలగూడకు పంపించాలని కోరినట్టు తెలిపారు.

# పాతకక్షలతోనే అనిల్ హత్య

- హత్య మిస్టరీని ఛేదించిన పోలీసులు
- 5గురి అరెస్టు చేశాం; ఇద్దరు పరారీ
- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు





**మెదక్ ప్రతినిధి నవ భూమి:** మారెళ్ళి అనిల్‌ది సుపారి హత్యకాదని పాత కక్షలతో హతమార్చినట్లు మెదక్ జిల్లా ఎస్పి శ్రీనివాస రావు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతు ఈ నెల 14న కొల్చారం మండలం వరిగుంతం వద్ద జరిగిన మారెళ్ళి అనిల్‌ను గుర్తు తెలియని దుండగులు రివాల్వర్ తో కాల్చి చంపిన విషయం తెలుసుకొని ఈ హత్య ఏ కోణంలో జరిగిందో తెలుసుకోవడం కోసం ఇద్దరు డీఎస్పీలు, ఏడుగురు సిఐలు, ఎస్ ఐ, సిబ్బంది తో కలిపి 7 బృందాలుగా విచారణ చేపట్టాగా నిందితులు అందరూ ఊహించినట్లు ఏదో రియల్ వ్యాపార హత్య, రాజకీయ హత్య, సుపరీ హత్యకా దని గత కొన్నేళ్లుగా వెంబడించిన పాత కక్షల తోనే హత్య చేసినట్లు వెల్లడించారు. ఈ హత్య లో కోల్చరం మండలం పైతర గ్రామానికి చెందిన సోమన్న గారి రవీందర్ రెడ్డి వద్ద గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న మారెళ్ళి అనిల్ ముఖ్య అనుచరుడిగా చెలామణి అవుతు గత కొన్ని సంవత్సరాల క్రితం రవీందర్ రెడ్డి భార్య కరోనా తో మరణించిన తర్వాత అతని తోనే ఉంటూ అనిల్ ఓ పెట్రోల్ బంక్ ఏర్పాటు కు ఆయన వద్ద నుండి స్థలాన్ని 25సం లీజుకు తీసుకున్నారు. అలాగే అనిల్ కుటుంబీకులు రవీందర్ రెడ్డి భూమిని సైతం సాగు చేస్తుకున్నారు. గత 3 సవత్సరాలుగా ఆ భూమి సాగు చేయకుండా, ఇతరులను సాగుచేయకుండ అడ్డు పడి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడు. అంతే కాకుండా రవీందర్ రెడ్డి భార్య సంవత్సరికం రోజు సైతం మద్యం సేవించి నానా హంగామా సృష్టించడం తో రవీందర్ రెడ్డి తీవ్ర కోపం పెంచుకొని తనవద్ద ఉన్న సహచరుడు నాగరాజుకు ఈ విషయం చెప్పి భాద పడగా తనుకూడా చాలా ఇబ్బందులకు గురి చేశాడని అలాగే మా తమ్ముడు నాగ భూషణంకు ఇవ్వాల్సిన ఆరు లక్షలు ఇవ్వకుండా బ్లాక్ మెయిల్ చేశాడని మాట్లాడుకొని పథకం ప్రకారం నాగరాజు తన గ్యారేజ్‌లో పనిచేస్తున్న విజయవాడ కు చెందిన శబొద్దిన్,ఫరీద్‌లకు వివరించగా ఫరీద్‌కు పరిచయం ఉన్న బిహారీ వ్యక్తి సహకారంతో హైదారాబాద్ నుండి విమానంలో బీహార్‌లోని పట్నాకు వెళ్లి అక్కడ సచిన్ కుమార్ నుండి తుపాకి సేకరించుకుని తిరిగి రైలు మార్గం ద్వారా హైదారాబాద్ కు చేరుకొని తుపాకీని భా ద్రపరుచుకు న్నారు.అదనుకోసం రెక్కి నిర్వహించారు. ఈ నెల 14న రెండు కార్లలో ఫాలో చేసి గాంధీ భవన్‌లో మీటింగ్ అయిపోయిన అనంతరం తన సొంత గ్రామానికి తిరుగు ప్రయాణంలో గుమ్మడిదల నుండి వెంబడిస్తూ ఎక్కడ అదును దొరకక పోవడంతో కొల్చారం మండల పరిధలోని వరిగుంతం సబ్ స్టేషన్ వద్దకు రాగానే ఒక కారుతో అడ్డగించి వెనుకున్న కారులో నుండి శబోద్దీన్ దిగి అనిల్‌పై నాలుగు రౌండ్ల కాల్పులు జరిపిన పారిపో యినట్లు తెలిపారు.7 బృందాలు విచారణ చేపట్టగా మొత్తం ఈ హత్యలో ఏడుగురు నిందితులు ఉన్నారని అందులో 5గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డికి పట్నం ప్రజల వినతి
- త్వరలోనే నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తెస్తాం
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ



**ఇబ్రహీంపట్నం, జులై 21 (నవభూమి ప్రతినిధి):** అసంపూర్తిగా ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం ప్రజలు స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని కోరారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను సోమవారం మున్సిపల్ పరిధిలోని పాత బస్టాండ్ సమీప ప్రజలు కలిసి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని వినతిపత్రం అందజేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతోందని వారు తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నూతన భవన సముదాయాన్ని త్వరగా పూర్తిచేసే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మాణాన్ని ప్రారంభించి కొంతమేర నిర్మించి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం భవనం పూర్తయి అందుబాటులోకి వస్తే పాత బస్టాండ్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అరకొర నిధులతో పనులను ప్రారంభించి చేతులు దులుపుకుందని అన్నారు. తాము వచ్చే రెండు నెలల్లోగా నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, ఉప్పరిగూడ పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్, పాత బస్టాండ్ సమీప ప్రజలు ముత్యాల మహేందర్, తమ్మళ్ళ కృష్ణ, రొద్ద నాగరాజు, గుర్జని మహేష్, సూదం రవీందర్, సూధం శ్రీనివాస్, ఎదుటి శివ, తమ్మల్ల హరీష్, రోద్ద రాజు, శ్రీశైలం యాదవ్, గుర్జని శ్రవణ్ కుమార్, గుర్జని శివ, రొద్ద వినోద్ కుమార్, రోద్ద గణేష్, రోద్ద కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఆలూరు టు తంగడపల్లి లింక్ రోడ్డు







**చేవెళ్ల, జూలై 21, నవభూమి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామ ప్రధాన రోడ్డు నరకానికి దారిని తలపిస్తుంది . బీజాపూర్ హైవే నుండి తంగేడి పల్లి హైవే వరకు గతుకులతో గుంతలమయమై ప్రయాణికులకు, గ్రామస్థులకు తీవ్ర ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు ఆలూరు, వెంకన్నగూడ, దుద్దాగు, తలారం, తంగేడి పల్లి, మడికట్టు, హుస్సేన్పూర్, కొత్తపల్లి, చందిప్ప, ఎనపల్లి, శంకర్పల్లి, కి ఎంతో మంది ప్రయాణికులు దాదాపు 12 కిలోమీటర్లు ఈ రహదారి గుండా నిత్యం వాహనదారులు ప్రయాణిస్తుంటారు . ఈ రోడ్డును సోమవారం పిడిఎస్ యూ నాయకులు చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు స్వంత పనులలో ఉన్న ఇంట్రెస్ట్ ప్రజా సమస్యలపై పైన ఎందుకు లేదని ప్రశ్నించారు. దాదాపు 15 సంవత్సరాలుగా ఈ రహదారి సమస్యను పలుమార్లు వార్తాపత్రికల్లో వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని అన్నారు. అసలు చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఉన్నాడా లేడా అనే సందేహం కలుగుతుందన్నారు . ఈ రోడ్డు దుస్థితి యమలోకానికి దారిని తలపిస్తుందని అడుగడుగునా గుంతలు ఏర్పడి, బురద గా మారి ఎన్నో వాహనాలు బురదలో జారిపడి ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు . అయినా ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని స్పందించడం లేదన్నారు. ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ఈ రోడ్డును బాగు చేయించి ప్రజలను ఈ రహదారి నరకయాతన నుండి కాపాడాలని కోరారు. ఈ రోడ్డు పరిస్థితి ఇలాగే ఉంటే వచ్చే పంచాయతీ ఎన్నికలను ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు మాదిరెడ్డిపల్లి కుమార్( బెన్నీ), చెనిగల మహేందర్, అశోక్, పవన్, ఉన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి



**ఎల్లారెడ్డిపేట జూలై 21 నవభూమి** ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో కార్యకర్తలు సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా గెలుపొందాలని పిలుపునిచ్చారు ప్రతి గ్రామంలో ఇప్పటి నుంచే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి చెప్పాలన్నారు ప్రభుత్వం అధికారంలో ఉండి మహిళలకు వడ్డీ లేని రుణాలు పెట్రోల్ బంకులు సూపర్ మార్కెట్లు రైస్ మిల్లులు బస్సులు మహిళలకు కేటాయించడం జరుగుతుందన్నారు మహిళలను అన్ని రంగాలలో కోటీశ్వరులను చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు.

రానున్న ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపే ధ్యేయంగా పాత కొత్త వారిని కలుపుకొని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు ఈ సమావేశంలో కార్యకర్తల నాయకుల అభిప్రాయాలను తీసుకొని గ్రామాల వారీగా ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి రిజర్వేషన్లకు అనుకూలంగా అభ్యర్థులను నిర్ణయించుకోవాలన్నారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేడిపల్లి దేవానంద్ జిల్లా కార్యదర్శులు గిరిధర్ రెడ్డి కొండాపురం శ్రీనివాస్ రెడ్డి జిల్లామైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే సాహెబ్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు సూడిద రాజేందర్ కిష్టారెడ్డి మర్రి నారాయణరెడ్డి చెట్పల్లి బాలయ్య మండే శ్రీనివాస్ రవీందర్ తిరుపతి రెడ్డి మాజీ సర్పంచులు కదిరి శ్రీనివాస్ గౌడ్ పడగల రవీందర్ నాయకులు చెన్ని బాబు గంట బుచ్చ గౌడ్ వెంకటేష్ మూర్తి నందికిషన్ దండు శ్రీనివాస్ గుర్రం రాములు మొగుళ్ళ మధు సుధాకర్ గౌడ్ భాస్కర్ నాయ క్ రాజు నాయక్ బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర



**రామగిరి జులై 21 నవభూమి న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ఆర్ ఎస్ కె ఆపన్నహస్తం ఫౌండర్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో బోనాల జాతర నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళాలు బోనంతో బారి ఊరేగింపు చేపట్టారు. అనంతరం గ్రామ దేవతల వద్ద కొబ్బరి కాయలను కొట్టి గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి పెద్దపోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మ వారికీ బోనాన్ని నైవేద్యంగాసమర్పించారు. గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని రేండ్ల శారద కుమారస్వామి దంపతులు అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్య లో మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.పెద్ద పోచమ్మ ఆలయం వద్ద వంటలు చేసి మహిళలందరూ భోజనాలు చేశారు.

## బంధు విజయవంతం



**జన్నారం, నవభూమి:-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జి ఓ నం 49 ను వెంటనే రద్దు చేయాలని ఉమ్మడిజిల్లా అదిలాబాద్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రం లో వివిధ సామజిక వర్గానికి చెందిన వ్యాపారస్థులు కుల వృత్తుల వారు బంద్ కి సంపూర్ణ మద్దము పలికారు. ఇందుకు అన్ని వర్గాల వారి సహకరించారు అని ఆదివాసి దెబ్బ నాయకులు సోమవారం తెలిపారు. ప్రజలందరికీ వ్యాపారస్తులకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసి సంఘాలు, తుడుం దెబ్బ మండల కమిటి ఆదివాసీ సేన కమిటి సభ్యులు అధ్యక్షులు రాయిసిడం, కాళి, మండల తుడుం దెబ్బ అద్యక్షులు ఉర్వేత దర్ము, తొడసం గంగు, మర్సుకోల వపంత్,కొడప, ఆనందరావ్, మండ నానేశ్వర్,దుర్వ యశ్వంతో ఆదివాసి సేన మండల అధ్యక్షులు, తుంరం లక్ష్మణ్, బొజ్జు, తోటి సంఘం జిల్లా నాయకులు మేస్రం శ్రావణ్ కుమార్. తదితరులు పాల్గోనారు.

## జిల్లా గ్రంథాలయ చెర్మన్ కోట రాజబాబుకి రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులశుభాకాంక్షలు



**రామగిరి జులై 21 నవభూమి న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చెర్మన్ గా ఎన్నికై సోమవారం భూపాలపల్లి గ్రంథాలయం కార్యాలయంలో మహాదేవపూర్ మండల సీనియర్ నాయకులు కోట రాజబాబు గ్రంథాలయ చెర్మన్‌గా బాధ్యతలు శ్రీకారించిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు రామగిరి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మాజీ జిల్లా ఉప అధ్యక్షులు తోట చంద్రయ్య మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్. యూత్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, అరెల్లి మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## హత్నూర మండలం నస్తీపూర్‌లో నల్ల పోచమ్మ తల్లికి బోనాలు



**హత్నూర-నవభూమి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ తల్లికి ఆషాడ మాసం సందర్భంగా గ్రామ ప్రజలు పెద్దలు కులమతాలకు అతీతంగా సోదరా సోదరీమణులు ప్రతి ఒక్కరూ ఇంటికొక బోనం ఎత్తుకొని శివశక్తులతో పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో డప్పు చెప్పులతో పురవీధుల గుండా గ్రామంలోని నల్ల పోచమ్మ తల్లి దేవాలయం వద్దకు వెళ్లి వారి మొక్కులను చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే అన్నదమ్ములు వలె కలిసి మెలిసి పండుగ నిర్వహించుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని గ్రామ ప్రజలు యువకులకు సోదర సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే నల్ల పోచమ్మ తల్లికి గ్రామ పెద్దలు మొక్కలు మొక్కుకొని ఆ దేవుడు గ్రామంలోని పాడిపంటలు బాగా పండి వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ ప్రజలు నల్ల పోచమ్మ తల్లి మొక్కుకున్నారు.

### ఆర్థిక సహాయం చేసిన తెలంగాణ వెంకటేశ్వరరావు

**మహాముత్తారం జులై21 నవభూమి:** కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శ్రీధర్ దంపతుల కుమార్తెకు హార్ట్ కి హోల్స్ పడడంతో చాలా ఇబ్బందులు పడుతూ హాస్పటల్లో ఉండే విషయం తెలుసుకున్న రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ వెంకటేశ్వరరావు స్పందించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు.

# గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలి : జిఎంపిఎస్ జిల్లా కన్వీనర్ బాలరాజు యాదవ్



**వీపనగండ్ల, జులై 22 నవభూమి:** గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపక దారుల సంఘం జిల్లా కన్వీనర్ బాలరాజు యాదవ్, కో కన్వీనర్ బాలపీర్ యాదవ్ అన్నారు. వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సోమవారం రోజు గొర్రెల మేకల పెంపక దారుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.బాల పీర్ మాట్లాడుతూ,,, గొర్రెల మేకలకు ప్రస్తుత వర్షాకాల సీజన్లో వస్తున్న రోగాలకు ఉచితంగా మందులు సరఫరా చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీలను అమలు చేయాలన్నారు రెండో విడత గొర్రెల పంపిణీ బదులుగా రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల కుటుంబాలకు ఉచితంగా గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. గొర్రెలు, మేకలు మేపుకోవడానికి ,గొర్రెల మేకల పెంపకం దారులకు ప్రభుత్వమే బంజర భూములను,కొండలను,గత జీవో ప్రకారం గా భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోగాలు పెరుగుతున్న ఆదిత్య అధునాతన ఇంజక్షన్లు, మందులు,విటమిన్స్,టానికులు,లివర్ టానికులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపర్లు వెంకటేష్,మోహన్, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన దేదీప్య, గాయత్రి సహస్ర






**వీపనగండ్ల, జులై 22 నవభూమి:** హైదరాబాదులోని రవీంద్రభారతిలో సోమవారం భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతర సాంస్కృతిక కార్యక్రమంలో వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన దేదీప్య, గాయత్రి సహస్ర తదితర విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. జనసిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ, స్టూడియో 5 డాన్స్ అకాడమీలో భరతనాట్యంలో శిక్షణ పొందుతూ అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించడం అభినందనీయమని ఒకప్పటి టాలీవుడ్ హీరోయిన్,బుల్లితెర సీరియల్ నటి రాగిణి, భారత్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు లలిత అన్నారు. ఈ సందర్భంగా స్టూడియో 5 నిర్వాహకులు చందు,చాందిని గురువులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు గురువులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుని జన్మదిన వేడుకలు

**మహాముత్తారం జూలై 21 నవభూమి:** మహాముత్తారం మండలం యమనపల్లి చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు రత్నం లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీమంత్రి ఎర్రబెల్లి

**బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**





**పాలకుర్తి నవభూమి జూలై 21:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజవర్గం కొడకండ్ల పట్టణా కేంద్రంలోని బీహెర్ ఎస్ మాజీ వార్డ్ మెంబెర్ మహమ్మద్ షెన్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ , మాజీ టీజీసీసీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్, ఎఫ్ఎస్సి వైస్ చైర్మన్ మేటి సోమరాములు,మాజి మార్కెట్ చైర్మన్ పేరం రాము,ఎంపిటీసీ క్లస్టర్ ఇంచార్జు భాకి ప్రేమ్ కుమార్, దేశగాని సతీష్, దుబ్బాక భాస్కర్ రెడ్డి, భూక్య మాగ్య నాయక్, యూత్ నాయకులు కుంచం హరీష్,పి రాజు,టి శోభన్,డి మధు,పి యాకేశ్,తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కుంటలను కాపాడాలని కోరుతూ రైతు వినూత్న నిరసన

## రైతు భూమండ్ల పెద్దపురం

**పాలకుర్తి నవభూమి జూలై 21:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన,రైతు భూమండ్ల పెద్దపురం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ ప్రధాన చౌరస్తాలో వినుత్నంగా సోమవారం నిరసన చేపట్టారు. తమ గ్రామంలోని బ్రాహ్మణ కుంట, కోమటి చెరువులను, కబ్జా రాయుళ్ల నుండి కాపాడాలని నిరసన ద్వారా అధికారులకు తెలిపారు.

ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ...భవిష్యత్ తరాలకు మనం ఇచ్చేది నీరేనని అటువంటి నీరు నిలువ చేసే చెరువులు కుంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.




# అనుమతులు లేకుండా పామ్ హౌస్ నిర్మాణం



- నోటీసులు ఇచ్చి 2.5 లక్షలు నొక్కేసిన ఓ సిబ్బంది
- బయటపడిన గ్రామపంచాయతీ అవినీతి బాగోతం
- గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి సూత్రధారి
- అతని మాటే పంచాయతీ సిబ్బందికి శిలా శాసనం
- అతనితో కలిసి పంచాయతీ సిబ్బంది నకిలీ డ్రామా
- నాలుగు నెలలైన డాక్యుమెంట్స్ సిబ్బంది వద్దనే
- అసలు విషయం తెలియక ఆందోళనలో నిర్మాణదారుడు

**చేవెళ్ల, జూలై 21, నవభూమి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలపరిధిలోని ఆలూరు గ్రామ పంచాయతీలో అనుమతుల పేరిట నోటీసులు ఇచ్చి 2.5 లక్షలు నొక్కెసిన పంచాయతీ కార్యాలయ సిబ్బంది. కాసుల కోసమే నకిలీ నోటీసులు ఇచ్చారన్నది తేటతెల్లమయ్యింది. అసలు నాలా కన్వర్షన్ లేకుండా బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు ఎలా ఇస్తారన్నది ప్రశ్నార్థకం. అనుమతులు లేని నిర్మాణాలన్ని అధికారులకు తెలిసే జరుగుతున్నాయన్నది అనడానికి ఇదొక ఉదాహరణ. అధికారులకు లెక్క కుదిరాక పచ్చజెండా ఊపుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరిగితే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, ముడుపులు అందితే నేతి పరమాన్నం పెడుతున్నారనే తీవ్ర విమర్శలు వెలువెతతున్నాయి. నోటీసుల తర్వాత ఎటువంటి చర్యలు ఉండడం లేదు. కొందరు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధుల అండదండలతోనే అక్రమ నిర్మాణాల తంతు వ్యవహారం కొనసాగుతున్నదని స్థానికులు పేర్కొంటున్నారు. అనుమతుల పేరుతో కొందరు పదవులు లేకపోయినా వారిదే రాజ్యం అన్నట్టుగా చలామణి చేస్తూ నిర్మాణదారుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పెద్ద ఎత్తున చేపడుతున్న నిర్మాణాలు అధికారులకు వరంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**అధికారుల కనుసన్నలోనే నిర్మాణాలు**

అధికారుల కనుసన్నలోనే నిర్మాణాలు జరుగుతున్నా యన్న ఆరోపణలతో పాటు నిర్మాణదారుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలూరు ii సర్వే నెంబర్ 156 లో ఎటువంటి హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా 11 ఎకరాలలో ఏడాది క్రితం ఫామ్ ల్యాండ్ పేరుతో ప్లాట్లు చేసి విక్రయించారు.

**నోటీసులు ఇచ్చి 2.5 లక్షలు నొక్కేశారు**

ఈ వెంచర్ లో నగరానికి చెందిన ఓ వ్యక్తి ప్లాట్ కొన్నాడు. నాలుగు నెలల క్రితం ఫామ్ హౌస్ నిర్మాణం చేపట్టాడు. అక్రమ నిర్మాణం జరుగుతుందన్న విషయం తెలుసుకున్న అప్పటి గ్రామపంచాయతీ సెక్రటరీ నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చి 2.5 లక్షలు నొక్కేశారు. అప్పుడు ఇచ్చిన నోటీసులు ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయంలో లేకపోవడం కాసుల కోసమే నకిలీ నోటీసులు ఇచ్చారని తెలుస్తుంది. ఫామ్ హౌస్ నిర్మాణదారులడితో అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టవద్దంటు, బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు ఇస్తామంటూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఓ సిబ్బంది, ఆలూరు గ్రామానికి చెందిన రాజకీయనాయకుడు గ్రామ ఓ పెద్దమనిషి కలిసి, నిర్మాదారుడి నుండి ఏకంగా 2.5 లక్షలు తీసుకుని, అనుమతుల పేరిట నిర్మాణదారుడికి గ్రామపంచాయతీ స్టాంపు వేసి నకిలీ పత్రాలు ఇచ్చారు. నాల కన్వర్షన్ లేకుండా ఏ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకూడదు. కాని అసలు ఈ ఫామ్ హౌస్ నిర్మాణం నాల కన్వర్షన్ లేకుండానే తనకు అన్ని అనుమతులు గ్రామపంచాయతీ ఇచ్చిందని నిర్మాణదారుడు చెప్తుండటం విడ్డూరం. కాని ఇప్పటివరకు ఆ నిర్మాణానికి సంబంచిన పత్రాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో లేకపోవడంతో, నాలుగు నెలలైన ఆ నిర్మాణానికి సంబంధించిన డాక్యుమెంట్స్, ఇతర పత్రాలు సదరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వ్యక్తి వద్దనే ఉండటం గమనర్థం. వీరు గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి ఇష్టరాజ్యాంగ ఇలా ఆలూరు గ్రామపంచాయతీ పరిధిలోని చాలావరకు అక్రమ నిర్మాణదారుల నుండి వీరు ఇలాగే గుట్టు చప్పుడు కాకుండా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు ఎవరన్నది పూర్తి సమాచారం ' నవభూమి పత్రిక ' వరుస కథనంలో వెలువరిస్తుంది.

# త్రివర్ణ్ణాన్ని గౌరవిస్తూ, దేశాన్ని ప్రేమిద్దాం

## లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డా.శరణ్య యాదవ్




**రామగిరి జులై 21 నవభూమి న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలని వారి ఆధ్వర్యంలో జాతీయ జెండా దత్తత దినోత్సవాన్నీ సోమవారం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్ ,ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ మన త్రివర్ణ పతాకం యొక్క ప్రాముఖ్యతను చరిత్రను గుర్తుచేసుకోవల్సిన అవసరం ఉంది అని తెలిపారు. 1947 జూలై 22న, మన రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని భారతదేశ జాతీయ జెండాగా స్వీకరించిన సందర్భంగా ఈరోజు మనం జాతీయ జెండా దత్తత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అలాగే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన కొద్ది రోజుల ముందు, 1947 జూలై 22న మన రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని మన జాతీయ జెండాగా స్వీకరించడం జరిగింది. మన పతాకం మన దేశ ఐక్యతకు, స్వాతంత్ర్యానికి, మరియు గర్వానికి చిహ్నంగా నిలుస్తుంది. మన త్రివర్ణ పతాకం లోని కాషాయం రంగు త్యాగాన్ని, ధైర్యాన్ని సూచిస్తుంది,తెలుపు రంగు స్వచ్ఛత, శాంతి సత్యాన్ని సూచిస్తుంది, ఆకుపచ్చ రంగు శ్రేయస్సు, ఉత్సాహం వ్యవసాయాన్ని సూచిస్తుంది,అశోక చక్రం ధర్మం యొక్క చిహ్నం అభివృద్ధికి సంకేతంగా రూపొందించారనీ తెలిపారు. మన జెండాను చూసిన ప్రతిసారి, మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి పోరాటాలు మనకు గుర్తుకు వస్తాయని తెలిపారు. మన జెండాను గౌరవించడం మనందరి బాధ్యతగా భావించాలి. మనం మన పతాకాన్ని ఎగురవేసేటప్పుడు, మన దేశం పట్ల మనకున్న ప్రేమను, భక్తిని, మరియు దేశాభివృద్ధికి కట్టుబడి ఉండాలనే సంకల్పాన్ని వ్యక్తం చేయాలని,ఈ రోజున మనమందరం కలిసి మన జెండాను గౌరవిస్తూ, మన దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎంపటి శేషి కుమార్,ఇజ్జగిరి శంకర్,గుండం సురేష్, జ్యోతి, ఎంపటి సౌజన్య,సాక్షర,బుడిగే గౌతమి, అష్టకళ పల్లవి, ఇజ్జగిరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పట్టించుకోని డిప్యూటీ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

■ నేషనల్ సెక్రెటరీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమెన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ జనగాం వెంకట్ రెడ్డి



**పరిగి,జూలై 21 (నవ భూమి)** పూడూరు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఫోన్ ద్వారా తెలియజేస్తున్న నేరుగా వెళ్లి తమ సమస్యలు చెప్పుకున్న డిప్యూటీ తహసీల్దార్ అవి ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఒక పక్క ప్రజాప్రతినిధి పిఐఓ గా బాధ్యత వహించాల్సిన ఆయన,ప్రజల సమస్యలను పటిచ్చాక పోవటం గమనార్హం. ఇది ప్రభుత్వ సేవా నిబంధనలకు విరుద్ధంగా ఉంది. ప్రజల పట్ల మొండి వైఖరి,బాధ్యతారహిత వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని నేషనల్ సెక్రెటరీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమెన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ సర్వీస్ జనగాం వెంకట్ రెడ్డి అన్నారు.

ప్రజలకు అధికారులే ఆశ్రయం అయినప్పటికి అలాంటిది ప్రజల పిలుపునకు స్పందించకుండా అధికారిక వైఖరి లేకుండా వ్యవహరించడం బాధాకరం అని పలువురు మండి పడుతున్నారు. ప్రభుత్వ పదవి లో ఉండి, ప్రజాసేవను విస్మరించడం హేయమైన చర్య అని ఈ తీరును వెంటనే మార్చుకోకపోతే,ఆర్ టి ఐ కమిషన్ ఎదుట ఫిర్యాదు చేయడం తప్పదని అయన హెచ్చరించారు. ప్రభుత్వ పాలన ప్రజల సేవ కోసం, ప్రజలను నిర్లక్ష్యం చేసే అధికారులు పాలనకు అర్హులు కారు అని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని నేషనల్ సెక్రెటరీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమెన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ సర్వీస్ జనగాం వెంకట్ రెడ్డి తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యల సాధనకై నిరంతర పోరాటం

## టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి

**చిన్నంబావి జులై 21 నవభూమి:** జర్నలిస్టుల సమస్యల సాధనకై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి అన్నారు.


సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ అసోసియేషన్ భవనంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తొలి కార్యవర్గ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టుల న్యాయమైన హక్కులు,డిమాండ్ల సాధనకు నిర్ధిష్ట కార్యాచరణతో సమిష్టిగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారదులుగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రధాన సమస్యలైన జర్నలిస్టుల కు జీవిత భీమా,వైద్య సదుపాయం, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య పొందేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా సంఘం కృషి చేస్తుందని అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు భీమా సౌకర్యం కల్పించేందుకు, ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం,పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యా సేవలను కల్పించేందుకు సంఘం బాధ్యులైన రామకృష్ణ రెడ్డి,ముజీబ్, ప్రవీణ్,శాంతి సుజీత్ లను ఇంచార్జీలుగానియమించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు సహదేవ్,రాష్ట్ర కమిటీ సభ్యులు నిరంజన్,ఉపాధ్యక్షులు కుమారస్వామి,శివన్న యాదవ్, డేగ శేఖర్ యాదవ్,బంకల రవి, బాలముకుందం,కోశాధికారి పవన్, సహాయ కార్యదర్శులు శేఖర్,సాయిరాం,విష్ణువర్ధన్ సాగర్, కార్యవర్గ సభ్యులు చెన్నయ్య,వెంకన్నశెట్టి,ముజీబ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపుకు చిరు సన్మానం

## శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కాటారం,జూలై 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సోమవారం రోజున జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు ను మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి,బొకే తో శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు మొగిలి రాజు కుమార్ యాదవ్,ఆత్మకూరి స్వామి యాదవ్, కాట్రేవుల నవీన్ యాదవ్,బండం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్మా ' జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక




**కాటారం,జూలై 21 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) నూతన జిల్లా కార్యవర్గాన్ని సోమవారం రోజున కాటారం మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ట్రస్మా ప్రతినిధులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా వీరమనేని సంపత్ రావును,ప్రధాన కార్యదర్శిగా జనగామ కార్తీక్ రావు ను,ఉపాధ్యక్షులుగా బోడేటి మంజుల రెడ్డి,సహాయ కార్యదర్శిగా కుడుదుల రాజు,కోశాధికారిగా జాటోత్ నవీన్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ట్రస్మా సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ.. బడ్జెట్ పాఠశాలలను చిన్న పరిశ్రమలుగా గుర్తించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో నా వంతు కృషి చేస్తానని తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి,పెద్దపల్లి జిల్లాఅధ్యక్షులు నడిపల్లి వెంకటేశ్వరరావు,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి,ట్రస్మా రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలు



**కాటారం,జూలై 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా తేదీ. 25/07/2025 శుక్రవారం నుండి తేది. 23/08/2025 శనివారం వరకు శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో వెలసిన శ్రీ కాశి కేదారేశ్వర స్వామి వారికి ప్రతిరోజూ రుద్రాభిషేకం,అష్టోత్తర అర్చన నిర్వహించబడును. కావున భక్తులు వారి గోత్ర నామాలతో పూజలు చేయించు కోవాలని అనుకున్న వారు ఆలయ ప్రధాన పూజారి శ్రీ రాంభట్ల కృష్ణమోహన్ మొబైల్ నెంబర్ 9963307422 కు 516/- రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోగలరని ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేసారు.

# ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా శశిధర్ రావు



**కాటారం,జూలై 21 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షునిగా వాల శశిధర్ రావును సోమవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాటారంలో జరిగిన ఓ కార్యక్రమంలో మలహర్ మండలం బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ శశిధర్ రావును జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు కొట్టి శ్రీశైలం తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలు తీర్చడానికి తన వంతుగా కృషి చేస్తాననీ శశిధర్ రావు అన్నారు. త్వరలో జిల్లా పూర్తిస్థాయి కమిటీ నియమిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియ జేశాడు.

# జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌ను సన్మానించిన రాజమల్లు గౌడ్



**మహాముత్తారం జులై21 నవ భూమి:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన కోట రాజబాబును కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
మంగళవారం
22 । జులై,2025

# నూతన రేషన్ కార్డుల పంపిణీతో ఎమ్మెల్యేకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

**పాలకుర్తి నవభూమి జూలై 21:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొని,నూతన రేషన్ కార్డులను లబ్ది దారులకు సోమవారం పంపిణీ చేయగా,శాతపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో..నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డిలకు లబ్ధిదారులు ప్రత్యేక కృజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణమూర్తి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదవారందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద లబ్ధిదారులు ఒక్క రేషన్ కార్డుకు నోచుకోలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోనే శ్రీనివాస్,ఏలూరి యాకన్న, మాజీ సర్పంచ్ పసులాది వెంకటేష్,బొందుగుల కొండన్న,ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసులాది చిన్న యాకన్న,మాజీ ఉప సర్పంచ్ మారుజోడు సంతోష్, మాజీ వార్డ్ మెంబెర్ పసులాది ప్రశాంత్,గోళ్ళూరి సురేష్,బొట్టు శ్రీధర్,రావుల చిన్న భాస్కర్, వల్లెపు రాజు,మొటికె సోమనర్సయ్య, రావుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే
### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**పాలకుర్తి నవభూమి జూలై 21:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా ఆవిష్కరించారు.గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,యువత,పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్.బీఆర్. అంబేద్కర్ సమాజానికి దారి చూపిన మహానాయకులని,అంబేద్కర్ కలలు కన్న సమాజం,సమానత్వంతో, న్యాయంతో కూడిన సమాజాన్ని ఏర్పాటు చేయడమే మన లక్ష్యమని,విద్య,స్వీయాభివృద్ధి, సమాన హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలని,అంతేకాదు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దిశలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వర్గానికీ సామాజిక న్యాయం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని,అంబేద్ ర్ విగ్రహం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలవాలని,సమాజ సేవకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

## ఈ ప్రభుత్వం హయాంలోనైనా వంతెన నిర్మాణం జరిగేనా..?



**మహాముత్తారం జులై 21 నవభూమి:** మహాముత్తారం మండలం కేశవపూర్- పెగడపల్లి గ్రామాల మధ్య "లోలెవెల్ వంతెన"తో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వరద ఉధృతి ఎక్కువ అయితే ఈ వంతెనపై ప్రయాణించలేము. గతంలో ఈ వంతెనపై ప్రమాదం జరిగిన సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్న వంతెన నిర్మాణం జరగకపోవడంపై ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇది కాటారం నుండి మేడారం వెళ్లే హైవే రహదారి. మారుమూల గ్రామాల ప్రజలు వారి అవసరాల కొరకు కాటారం మహాముత్తారం వెళ్లాలన్నా ఈ వంతెన పై నుండే ప్రయాణించాలి. ప్రభుత్వం అటవీ గ్రామాల ప్రజల సౌకర్యార్థం దీనిపై "హైలెవెల్ వంతెన" నిర్మించి సహకరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రేషన్ డీలర్ల సంఘం తరపున బాధిత కుటుంబానికి చేయూత
### పాలకుర్తి మండల రేషన్ డీలర్స్ సంఘం అధ్యక్షులు బానోతు చత్రు నాయక్



**పాలకుర్తి నవభూమి జులై 21:**జనగామ జిల్లా పాలకుర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ బానోతు యాదయ్య సోమవారం ఉదయం మరణించగా,పాలకుర్తి మండల రేషన్ డీలర్స్ సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి, సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్స్ సంఘం అధ్యక్షులు బానోతు చత్రు నాయక్, రేషన్ డీలర్లు ఏలూరి యాకన్న,బోనగిరి నారాయణ,వీరమల్ల జైహింద్,రావుల భీమన్న,కోడిశాల బాబు,నాసం మధుసూదన్,ప్రమనేని రమేష్ రావు,గుగ్గిల రామస్వామి,పేరం శ్రీనివాస్,చౌదరపు సోమేశ్వర్, పూర్మ రఘుపాల్ రెడ్డి,గుగులోతు రఘురామ్,ముత్తినేని రాజు,మూల రాఘవులు,మగ్గం కుమారస్వామి,గ్యార యాకయ్య,తాళ్లపెల్లి మదార్,భూక్య యాకుబ్,గుగులోతు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన నాయకులు

**మహాముత్తారం జులై21 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన సుధాటి మల్హల్ రావు తండ్రి శ్రీనివాస్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని వివిధ పార్టీలకు చెందిన నాయకులు పరామర్శిచి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూడి భాస్కర్ రెడ్డి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర ఫుల్ సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వావిళ్ళ పాపయ్య, మాజీ సర్పంచ్ కొండాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఠాకూర్ రవీందర్ లు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను
# తుంగలో తొక్కిన డిఈఓ

◆జిల్లా విద్యాశాఖ అధికారిపై శాఖమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్




**జన్నారం, నవభూమి :-** ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు పాలదర్శకంగా నిర్వహించాలని ఉద్దేశంతో జారీ చేసిన సర్దుబాటు ఉత్తర్వులను అతిక్రమించి తన ఇష్టానుసారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడాన్ని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్ సోమవారం తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల ప్రయోజనాలనే దృష్టిలో పెట్టుకొని సర్దుబాటును చేసినట్లు చేసారని కొన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న కూడా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. జన్నారం మండలంలోని అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రాథమిక కొన్నత పాఠశాలలు రేండ్లగూడ, ఇంధన్ పెల్లి ధర్మారం పాఠశాలలో స్కూల్ ఉపాధ్యాయులు ,భాష ఉపాధ్యాయులు పక్క మండలాల్లో మిగులు ఉపాధ్యాయులు ఉన్నా కూడా సర్దుబాటు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు.

సర్దుబాటు ఉత్తర్ల సంఖ్య 25 ప్రకారం మిగులు ఉపాధ్యాయులు పనిచేస్తున్న మండలాలలోనే ఖాళీ లేకుంటే పక్క మండలాలలో లేకుంటే జిల్లాలో ఎక్కడైనా సర్దుబాటు చేయాలనే ఉత్తర్వులున్నాయి. కానీ మంచిర్యాల జిల్లా విద్యాధికారి సర్దుబాటు ఉత్తర్వులను పక్కన పెట్టి మండలంలో మిగులు ఉపాధ్యాయులు ఉన్నా కూడా దూర ప్రాంతంలో నుండి ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం లో అనేక అక్రమాలు

లక్షెట్ పేట్ మండల్ కి పక్క మండలమైన దండేపల్లి లో అదనపు ఉపాధ్యాయులు ఉన్నా కూడా కోటపల్లి నుండి స్కూల్ అసిస్టెంట్‌ను నుండి కేటాయించారు. ఇదే మాదిరిగా చెన్నూరు నుండి మందమర్రి కి , మండలంలో మిగులు ఉపాధ్యాయులు మండలం నుండి లక్షెట్ పేట్ మండలం కి చెన్నూరు మండలం నుండి మందమర్రి మండలానికి తాండూర్ మండలం నుండి మంచిరాల మండలానికి రేచిని నుండి మంచిర్యాల మండలానికి నిబంధనలు అతిక్రమించి ఉన్నతాధికారాలను తప్పుదోవ పట్టించి సర్దుబాటు ప్రక్రియను నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి పై శాఖ పరమ చర్యలు తీసుకోవాలని అన్నారు

పాఠశాల సందర్శన సమయంలో చిన్న చిన్న కారణాలకే ఉపాధ్యాయులకు షోకాజు నోటీలు జారీ చేస్తూ, తన ఆఫీసు చుట్టూ తెంపుకుంటూ కొంతమంది ఉపాధ్యాయులను ఏజెంట్లుగా పెట్టుకొని , ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాంఅని అన్నారు

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

◆జిల్లాలో మొత్తం 14 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ

◆సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు చంద్రంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ



సిరిసిల్ల జులై 21 నవభూమి బ్యూరో:అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలోసిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.సిరిసిల్ల పట్టణంలోని అర్హులైన 2610 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 4527 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.

అన్నిటికి కీలకం..

రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

జిల్లాలో నూతనంగా 14 వేల లబ్దిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డిలకు
# యూత్ కాంగ్రెస్ ప్రత్యేక కృతజ్ఞతలు
### పాలకుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్



**పాలకుర్తి నవభూమి జూలై 21:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాట ప్రకారం మినీ స్టేడియం తీసుకొస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి,

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రెడ్డిలకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గంలో యువత అధికంగా ఉండడం అలాగే గతంలో వారికి ఇచ్చిన మాట త్వరలోనే మినీ స్టేడియం పనులు ప్రారంభం చేసుకుందాం అని, క్రీడల్లో కూడా పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులకు సహకరిస్తానని అన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటూ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారు.

ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్ మాట్లాడుతూ..యువతకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు కొరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కచ్చితమైన హామీ తీసుకున్నందుకు గాను, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డిలకు పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమారస్వామి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, రాఘవరావు, ఎండీ మదార్, కమ్మగాని, నాగన్న, గాదెపాక భాస్కర్, కమ్మగాని శ్రావణ్, గోనె మహేందర్ రెడ్డి, కోలా వేణు, బైరు భార్గవ్, యాకయ్య, సురేష్, కమరపు సునీల్, ఎండీ యాకుబ్, వినోద్ నాయక్, ముస్కు అనిల్ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు యువ చైతన్య
# యూత్ సభ్యులు ఘన సన్మానం

**పాలకుర్తి నవభూమి జూలై 21:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలను యువ చైతన్య యూత్ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...పాలకుర్తి నియోజకవర్గంలో యువత ఎక్కువగా ఉన్నందున అది స్థానిక యువత కోసం క్రీడా అభివృద్ధి కోసం ఎంతో



అవసరమని వివరించారు.దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు.

ఈ సందర్భంగా పాలకుర్తి ప్రజల తరపున ఎమ్మెల్యేకు యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమారస్వామి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, రాఘవరావు, ఎండీ మదార్, కమ్మగాని, నాగన్న, గాదెపాక భాస్కర్, కమ్మగాని శ్రావణ్, గోనె మహేందర్ రెడ్డి, కోలా వేణు, బైరు భార్గవ్, యాకయ్య, సురేష్, కమరపు సునీల్, ఎండీ యాకుబ్, వినోద్ నాయక్, ముస్కు అనిల్ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి జూలై 21:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదవారందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు.గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద లబ్ధిదారులు ఒక్క రేషన్ కార్డుకు నోచుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్,దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరి కృష్ణ మూర్తి,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు,ఐలమ్మ మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు మొలుగూరి యాకన్న గౌడ్,బొమ్మగాని భాస్కర్ గౌడ్,పెనుగొండ రమేష్, గోనె మహేందర్ రెడ్డి,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో వివిధ అంశాలపై షి టీం అవగాహన

**మిర్యాలగూడ నవభూమి జూలై 21:-** మిర్యాలగూడ షీ టీం ఏఎస్ఐ ఎన్.ప్రభాకర్, హెచ్జి.రవీందర్ లు ఎంజెపిటి బిసి వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎలా షీ టీంలకు సైబర్ క్రైమ్స్ 100 కాల్స్, సైబర్ సెక్యూరిటీ, ఎటాక్స్ చైల్డ్ మ్యారేజెస్ నేచర్ ఆఫ్ హరాస్మెంట్స్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ఉమెన్ 1930, చైల్డ్ మ్యారేజెస్ ఫిర్యాదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ కే ఉమాదేవి, స్టాఫ్ పి నాగలక్ష్మి కే శ్రావ్యా నాగమ్మ పాల్గొన్నారు.

## అచ్యుతానందన్ మృతి ఎర్రజెండాకు తీరని లోటు
### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి..మిర్యాలగూడలో నివాళులు



**మిర్యాలగూడ నవభూమి 21:-** మిర్యాలగూడ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ అకాల మరణం ఎర్రజెండాకు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగా చదువు లేకపోయినా కార్మిక నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారని ఆయన హయాంలో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ఊహ వచ్చినాటి నుండి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు సాగించాలని చెప్పారు. కేరళ ప్రజలతో అచ్యుతానందన్ ఎంతో ఆప్యాయతగా ఉండేవారని నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి, కేరళ నాయకత్వానికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాడు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు గుణగంటి రామచంద్రు, కోడిరెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, కరిమున్నిసా, అరుణ, పల్లా బిక్షం,నాగేష్, ఆశీర్వాదం, రామారావు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో భారీ వర్షం

**మిర్యాలగూడ నవభూమి జూలై 21:-** మిర్యాలగూడ మండలం, పట్టణంలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం నుండి వర్షం పడుతున్నది. ప్రతి రోజు 20 నుండి 30 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసిన ఉక్క పోత తగ్గలేదు. ఉదయం నుండి మబ్బుల్లో ఎండ ఉండి మండి పోతుంది. మధ్యాహ్నం, సాయంత్రం వర్షం పడుతుంది. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఒక గంట సేపు భారీ వర్షం పడగా రాత్రి వరకు చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. మొత్తం ఖరీఫ్ సీజన్ సాగుకు వర్షాలు అనుకూలమైనాయి. పాలకులు నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకునీరు విడుదల వివక్ష చూపిన దేవుడు కరుణించదాని నారు మడులు ఎండిపోకుండ చేశాడని రైతులు అంటున్నారు. వర్షాలతో రైతులు ప్రజలు ఊరట చెందారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం అతితక్కువ సమయంలో ప్రజాధరణ : ఎమ్మెల్యే బీఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, జూలై 21:-** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో వేములపల్లి లపల్లి మండలం, మిర్యాలగూడ మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని సంక్షేమాలు కేవలం ధనవంతులు ఇంకా ధనవంతులు కావడానికే తప్ప పేదలకు చేసింది ఏమి లేదన్నారు. కమిషన్ల కోసం ప్రజా ధనాన్ని వృథా చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం 18 నెలల్లోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకై మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పదేళ్ళుగా వాళ్ళు ఇవ్వలేని రేషన్ కార్డులు అందించిందన్నారు.ప్రతి పేదవాడికి సన్నబియ్యం పంపిణీ చేసిందన్నారు. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేసిందన్నారు. రైతు రుణమాఫీ చేసిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు.అతి తక్కువ కాలంలోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల ప్రభుత్వంగా ప్రజాధారణ పొందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మనం వెనకబడిపోయామన్నారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టలేకపోతున్నారని కార్యకర్తలకు సూచించారు.

# స్నేహితుడు కోసం వెళ్లి అదృశ్యమైన యువకుడు



**మిర్యాలగూడ నవభూమి జూలై 21:-** మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామస్తులు కుర్ర సందీప్ అను అతనికి స్నేహితుడైన షేక్ సమీర్ ఫోన్ చేసి తాను ఈ నెల 19న తన తండ్రి జాన్ మహమ్మద్ గోరే హైదరాబాదు నుండి వస్తున్నామని ఎవరిదన్న బైక్ తీసుకొని మిర్యాలగూడ బస్టాండ్ రమ్మని చెప్పగా కుర్ర సందీప్ తన పక్కింటి వ్యక్తి గౌని మధు మోటార్ సైకిల్ తీసుకుని మిరియాలగూడకు వెళ్లి సమీర్ అతని తండ్రి జాన్ మహమ్మదులను తీసుకురావడానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి మిర్యాలగూడ బస్టాండ్ వెళ్లకుండా ఎక్కడికో వెళ్ళిపోయాడని తల్లి కుర్ర ఉమా ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# జీపు, కారు డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గం



**మిర్యాలగూడ నవభూమి జూలై 21:-** మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్ ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్దగల జీప్ కార్ అడ్డా నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సయీద్. అధ్యక్షులుగా షేక్ సయ్యద్ ఉపాధ్యక్షులుగా షేక్ షఫీ, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖయ్యూం, సహాయ కార్యదర్శిగా ముత్యాల శివ, ప్రచార కార్యదర్శిగా మామిడాల శివ, కోశాధికారిగా బి వినయ్, కార్యవర్గ సభ్యులుగా ఎం.సురేష్, ఎండి రియాజ్, బాలరాజు ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సయీద్ గత 100 సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకునేందుకు ఎలా పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం కార్పొరేటు వాళ్లకు ఉడగం చేస్తూ కార్మికుల హక్కులను కాలరాసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. కార్మిక లోకం యావత్తు మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. పోరాటాలు లేకుండా ఇప్పటివరకు ఏ హక్కులు సాధించుకోలేదని పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, ఎండి.అస్గర్అలీ, పట్టేటి వెంకన్న, గోపనాయక్ పాషా పాల్గొన్నారు.

# కల్తీమద్యం తయారీ ముఠా పట్టివేత

**ఆంధ్ర, తెలంగాణాలలోని వైన్స్‌ల ద్వారా విక్రయాలు జరుపుతున్న ముఠా గుట్టు రట్టు చేసిన ఏపీ పోలీసులు.**






**హుజూర్‌నగర్-నవభూమి:** మేళ్లచెరువు మండలంలోని రామాపురం లో ఓ మూతబడిన రైస్ మిల్ లో స్పిరిట్, డిస్టిల్డ్ వాటర్ మిక్స్ చేసి మద్యం తయారు చేసి విక్రయిస్తుం డగా ఏపీలోని గుంటూరు జిల్లా రేపల్లె లో తెలంగాణ నుంచి వెళ్లిన మద్యలోడు లారీ ఎక్సైజ్ స్పెషల్ ఫోర్స్ పోలీసులకు దొరికింది. లారీలో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరపగా తెలంగాణలోని హుజూర్నగర్ నియోజకవర్గం లోని మేళ్లచెరువు మండలం రామాపురంలో డొంక కదిలింది. సోమవారం ఏపీ పోలీసులు వచ్చి మిల్లులో తనిఖీలు చేపట్టి ఎక్విప్మెంట్ ని సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# 25న విద్యుత్ వినియోగదారుల నుండి ఫిర్యాదుల స్వీకరణ

**డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి**



**మిర్యాలగూడ నవభూమి జూలై 21:-** విద్యుత్ వినియోగదారుల సమస్యలపై మిర్యాలగూడ, నాగార్జున శాసనసభ నియోజకవర్గాల విద్యుత్ సమస్యల పరిష్కారానికి మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఈనెల 25న శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు కన్జ్యూమర్ గ్రీవెన్స్ రెడ్రసల్ ఫోరం(సిజిఆర్ఎఫ్) చీఫ్ జనరల్ మేనేజర్ రామాంజనాయక్, మెంబర్ ఫైనాన్స్ ఎన్కెకే వెంకట్ ఇండిపెండెంట్ నెంబర్ ల ఆధ్వర్యంలో ఫిర్యాదుల స్వీకరణ దినం (గ్రీవెన్స్ డే)నిర్వహించనున్నట్టు మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసాచారి ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారానికి రైతులు, వాణిజ్య, గృహ ఇతర విద్యుత్తు వినియోగదారులు హాజరయ్యేవారు ఆధార్ కార్డ్ కరెంటు బిల్లుల రసీదులు తీసుకొని రావాలని, ఫిర్యాదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నేడు మండలంలో విద్యుత్ ప్రసారానికి అంతరాయం: ఏ.ఈ. శ్రీనివాస్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూలై 21:**సోమవారం మండల ట్రాన్స్కో శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళవారం నాడు మండలంలోని పి లాయిపల్లి, దేశ్ముఖి విద్యుత్ ప్రసారం లో అంతరాయం ఉంటుందని ఆయన అన్నారు.33/11%ఖఎ% ఉప కేంద్రంలో మరమ్మత్తుల నిర్వహిస్తున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు ఈ గ్రామాలలో విద్యుత్ ప్రసారానికి అంతరాయం ఉంటుందని గ్రామస్తులు సహకరించాలని కోరారు.

# రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచాలి

**◆ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి**




**మిర్యాలగూడ నవభూమి, జూలై 21:-** ప్రస్తుత వానాకాలం(ఖరీఫ్) సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ ప్రారంభమైనదని రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రైతులకు అవసరమైన యూరియా, డిఏ పి, అడుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో వచ్చారని కోరారు. దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. ఆయకట్టు పరిధిలోని రైతులు నారుమళ్లు పోసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే నాగార్జునసాగర్ ఎడమ కాలవకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. పెండింగలో వున్న రైతు భరోసాలు వెంటనే విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న రైతు రుణమాఫీని అమలు చేయాలన్నారు. గ్రామీణ బ్యాంకుల్లో వెనక్కి వెళ్లిన రుణమాఫీ డబ్బులను తిరిగి రైతులకు ఇప్పించి ఇబ్బందులను తొలగించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష,, కార్యదర్శులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లుట్ల సైదులు, వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఫౌంటెన్ వృత్తాన్ని తగ్గించాలని బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**మిర్యాలగూడ నవభూమి, జూలై 21:-** మిర్యాలగూడ పట్టణంలోని తడకమళ్ళ క్రాస్ రోడ్ లోని ఫౌంటెన్ వృత్తంఫౌంటెన్ వృత్తం తగ్గించాలని కోరుతూ నల్లగొండ రోడ్డుపై రాస్తారోకో చేశారు. నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ తక్షణమే ప్రభుత్వ అధికారులు ఫౌంటెన్ ను కుదించాలనీ కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తడకమళ్ళ క్రాస్ రోడ్ నుండి యాద్గారుపల్లి వరకు 100 ఫీట్ల రోడ్డుకు నిధులు మంజూరై సంవత్సరాలు గడుస్తున్న ఈరోజు వరకు కూడా పనులు మొదలు పెట్టలేదన్నారు. పట్టణంలోని ఈ రోడ్డు 10 వార్డును కలుపుకొని పోతూ పదికి పైగా గ్రామపంచాయతీలు కలుపుకొని పోతూ ముఖ్యమైన దేవాలయాలు ఉంటూ ఎప్పుడు జన సంచారంతో ఉండే రోడ్డు పనులు తక్షణమే ప్రారంభించాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు.

కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు, రేపాల పురుషోత్తంరెడ్డి ఎడ్ల రమేష్, బట్ట సైదులు, అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, కన్నంతరెడ్డి అశోక్ రెడ్డి, సీతారాంరెడ్డి చిల్లంచర్ల అబి, లక్ష్మణ్ సింగ్ బంటు యాదగిరి, బిజెపి మిర్యాలగూడ ఒన్ టౌన్ అధ్యక్షుడు బంటుగిరి ప్రధాన కార్యదర్శులు కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, బొట్టు సోములు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నక్క రవి, నక్క శీను, జానాబాయ్, మొదల అశోక్, ఇటుకల చరణ్, తేజ, బంటు పృథ్వీ పాల్గొన్నారు




# వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

**❑ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 21:** వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలి జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనా%ొ% గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశాం వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపిస్తున్నాం పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు గ్రౌండ్ లో ఉండాలి హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలి జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలి గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందే కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేస్తున్నా అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను ఆదేశిస్తున్నా వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలి 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచాం యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలి స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలి ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్నారు ఆందోళన అవసరం లేదు.. కావాల్సినంత యూరియా స్టాక్ ఉంది.

ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండి రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదు ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయండి రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయి గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదు సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగింది రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగింది ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తీసుకోవాలి శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలి ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలి




ఎరువుల ఫిర్యాదులకు సంబంధించి ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 96,95,299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు

**ఆ జీవోపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం**

కొమరం భీమ్ కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రకటించిన జీవో నెంబర్ 49ను రేవంత్ ప్రభుత్వం నిలిపేసింది. జీవో నెంబర్ 49ను నిలుపుదల చేయాలని అధికారులని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి (%జవీ =వఝుత్ష్ర =వఎఎఎ%). ఆదివాసి ప్రజల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో నెంబర్ 49ను నిలుపుదల చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డినీ కలిసి మంత్రి సీతక్క, ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గుదిబండి వెంకటరెడ్డి మృతి

**నార్కట్‌పల్లి/చిక్కడపల్లి, జూలై 21 నవభూమి:** నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ప్రభుత్వోద్యోగి, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుదిబండి వెంకటరెడ్డి (84) మృతిచెందారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవీఆర్ ఆరాధన సంస్థను స్థాపించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరుకు వెళ్లిన ఆయన ఆదివారం రాత్రి ఓ ప్రైవేటు బస్సులో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.



సోమవారం తెల్లవారుజామున నార్కట్‌పల్లి శివారులోని ఓ దాబా ఎదుట ఆగి ఉన్న బస్సును నల్లగొండ నుంచి నార్కట్‌పల్లి వైపునకు వస్తున్న డీసీఎం వ్యాను అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న వెంకట్‌రెడ్డి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ఉన్న మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. వెంకటరెడ్డికి భార్య, ముగ్గురు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. వెంకట్‌రెడ్డి మృతి పట్ల ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా.మామిడి హరికృష్ణ సహా పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణా నాయక్**



**గరిడేపల్లి-నవభూమి :**మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా మిత్రుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం కోసం, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు, మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూచనల మేరకు, బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం, తీసుకోవాల్సిన జాగ్రత్త లు విధి,విధానాలు, తెలుపుటకు మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయుటకు రేపు అనగా తేదీ : 22న ఉదయం 11 గంటలకు గరిడేపల్లి మండల కేంద్రంలోని పొనుగోడు రోడ్డు,ఎంబిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఒంటెద్దు నర్సింహారెడ్డి విచ్చేయుచున్నారని పేర్కొన్నారు..ఈ సందర్భంగా గరిడేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, చైర్మన్ లు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, రైతు సమితి, యూత్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు, పార్టీ అన్ని విభాగాల కార్యవర్గ సభ్యులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయి, కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎఫ్సీఐ రైల్వే మాన్యూల్ క్రాసింగ్ వద్ద గంటల కొద్ది రాకపోకలకు ఇబ్బంది

**ఎఫ్సీఐ రైల్వే క్రాసింగ్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి**

**బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్**




**మిర్యాలగూడ నవభూమి, జూలై 21:-** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం లగ్రామ శివారులోని ఎఫ్సిఐ రైల్వే క్రాసింగ్ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై తరచుగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుండటం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారంలో ఉదయం 10-30గంటలకు, 12 గంటల సమయంలో రెండు సార్లు రైలు మార్గం మీదుగా గూడ్స్ వ్యాగన్ వెళ్ళగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండు సందర్భాల్లోనూ మూడు అత్యవసర అంబులెన్సులు ట్రాక్ ట్రాఫిక్ లో చిక్కుకొని రోగులు ఇబ్బందులకు గురి అయ్యాయి. నిత్యం రద్దీగా వుండే లారీ ఓనర్స్ అసోసియేషన్ వద్ద ఎన్హెచ్ 167 కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారి రైల్వే క్రాసింగ్ గేట్ వేయడంతో అర గంట వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు, జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్సిఐ నుండి వీటి పాలెం వరకు భారీ వంతెన గాని, రహదారిపై అండర్ పాస్ నిర్మించాలని బంజారా ఉద్యోగుల సంఘ రాష్ట్ర కన్వీనర్ ఎం.దశరథనాయక్ కోరారు. వాహనాలకు అంతరాయం, అంబులెన్స్ లో వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎఐటియుసి నాయకుడు అంజయ్య మృతి



**మిర్యాలగూడ నవభూమి జూలై 21:-** మిర్యాలగూడ మండలం యాదగారుపల్లి గ్రామంలో ఎఐటయుసి నాయకుడు గువ్వల అంజయ్య గుండెపోటుతో మరణించాడు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంజయ్య అనే కార్మికుడు ఆదివారం సాయంత్రం పనికి పోయి వచ్చి ఒంట్లో బాగాలేదని చెప్పగా అతనిని హాస్పిటల్ కు తీసుకొని పోగా అక్కడ వైద్యులు అతను చనిపోయాడని నిర్ధారణ చేసారు. అంజయ్య మరణం, కుటుంబానికి సంఘానికి తీరని లోటని రోజు వారి కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడన్నారు. ఏఐటీయూసీ కార్మికులు అంజయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంజయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని వారన్నారు. కార్యక్రమంలో జలగం వెంకటయ్య, నక్క మట్టయ్య, ఆకిటి హనుమంతు, చెవుల నాగయ్య చోళ సైదులు అచ్చాలు, లింగయ్య, వెంకన్న, మహేష్, జానయ్య, నాగేందర్, రామకృష్ణ, నాగరాజు, అంజయ్య, ప్రతాప్, ప్రవీణ్, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

# 101 యువజన సంఘం అధ్యక్షునిగా చేరాల కిరణ్ కుమార్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూలై 21:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం 101 యువజన సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమావేశంలో గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్ కుమార్,మాజీ అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, పుప్పాల రవి,వంగూరి క్రాంతికుమార్,చేరాల నవీన్,కట్కూరి లింగస్వామి ఆధ్వర్యంలో యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చేరాల కిరణ్ కుమార్, గౌరవాధ్యక్షులుగా వంగూరి బాలకృష్ణ,ఉపాధ్యక్షులుగా వంగూరి రాము ప్రధాన కార్యదర్శిగా చేరాల విక్రమ్ కుమార్,కోశాధికారిగా వంగూరి శివశంకర్, సహాయ కార్యదర్శిగా వంగూరి బాలరాజ్,క్రీడల కార్యదర్శిగా ధనముని శివ,సమాచార కార్యదర్శిగా బాలమైసి నవీన్,చేరాల మహేందర్,సాంస్కృతిక కార్యదర్శిగా వంగూరి అరుణ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు దొడ్డమోని సురేష్,చెక్కశ్రీకాంత్,వంగూరి సతీష్,చేరాల లింగస్వామి,చేరాల నరేష్,వంగూరి రాజకుమార్, వంగూరి కుమార్ ధనమోనీ విజయ్,పుప్పాల శివ,గునిగంటి శేఖర్,గునిగంటి శంకర్,చేరాల శ్రీకాంత్,దొడ్డమోని ఉదయ్,చేరాల నిఖిల్,పుప్పాల సతీష్ పాల్గొన్నారు.